## ఉద్యోగుల సమస్యల పరిష్కారానికే గ్రీవెన్స్

### కలెక్టర్ ప్రశాంతి

ప్రజాశక్తి - పాలకోడేరు

ఉద్యోగులు సమస్యల పరిష్కారానికే ప్రత్యేక గ్రీవెన్స్ అని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఉద్యోగుల గ్రీవెన్స్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. 16 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ ప్రతి నెల మూడో శుక్రవారం నిర్వహించే ఉద్యోగుల గ్రీవెన్స్ ద్వారా సమస్యలు పరిష్కరించుకోవాలని కోరారు. కార్యక్రమంలో జెసి సుందర్‌రామిరెడ్డి, ఆర్‌డిఒ దాసి రాజు, డిప్యూటీ ట్రెయినీ కలెక్టరు కానాల సంగీత్ మాధుర్, డిఎల్‌డిఒ కెసిహెచ్.అప్పారావు, డిపిఒ జివికె మల్లికార్జునరావు, అధికారులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల్లో నాణ్యతేదీ..!

### కాంట్రాక్టర్ల ఇష్టారాజ్యం

### కానరాని మున్సిపల్ అధికారుల పర్యవేక్షణ

### లక్షలాది రూపాయల ప్రజాధనం దుర్వినియోగం

ప్రజాశక్తి - భీమవరం రూరల్

**భీమవరం మున్సిపాల్టీకి పాలకవర్గం లేకపోవడంతో అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు కొరవడుతున్నాయనే విమర్శలు విన్పిస్తున్నాయి. మున్సిపల్ ప్రజాప్రతినిధులు లేకపోవడం, అధికారుల పర్యవేక్షణ కొరవడటంతో కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా పనులు సాగిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.**

విప్, స్థానిక ఎంఎల్ఎ గ్రంధి శ్రీనివాస్ పట్టణాభివృద్ధే లక్ష్యంగా నిధులు తీసుకొస్తున్నప్పటికీ ఆశించిన ఫలితం దక్కడం లేదని పట్టణ ప్రజలు పెదవివిరుస్తున్నారు. స్థానిక టూటౌన్ పోలీస్ స్టేషన్ పక్క రోడ్డు నుంచి జువ్వలపాలెం వైపు వెళ్లే రోడ్డు గోతులమయంగా మారింది. అయితే దీన్ని సీసీ రోడ్డుగా అభివృద్ధి చేస్తూ పనులు సాగిస్తున్నారు. ఈ పనులను మున్సిపల్ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ నాణ్యతా ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకోవాలి. సిమెంటు, ఇసుక, కంకర తగు పాళ్లలో వినియోగిస్తున్నారో లేదో పరిశీలించాలి. అయితే ఈ రోడ్డు నిర్మాణ పనుల వద్ద మున్సిపల్ అధికారులు కన్పించిన దాఖలాల్లేవనే విమర్శలు ఉన్నాయి. స్థానికులు పలువురు మాట్లాడుతూ ప్రస్తుతం డ్రెయినేజీ పనులు చేస్తున్నారని, అధికారులు ఎన్నడూ రాలేదని చెబుతున్నారు. పట్టణ పరిధిలో ఎక్కడ పని జరిగినా మున్సిపల్ ఇంజినీరింగ్ అధికారులు ఎఇ, లేదా వర్క్ ఇన్‌స్పెక్టర్ ఉండేవారు. ఈ పనులను సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్ కూడా పర్యవేక్షించాల్సి ఉంది. అయితే ఈ పనుల వద్ద ఏ ఒక్క అధికారీ లేకపోవడం విస్మయం కల్గిస్తోంది. ఈ రోడ్డు నిర్మాణానికి ఎంత ఎస్టిమేషన్ వేశారు . రోడ్డు పనుల వివరాలు, నిధులు తదితర వివరాలు తెలుసుకునేందుకు మున్సిపల్ డిఇ శ్రీనివాసుకు ఫోన్ చేయగా ఆయన అందుబాటులోకి రాలేదు. ఇప్పటికైనా నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి ఈ రోడ్డు నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

డ్రెయినేజీపై ప్లాస్టింగ్ చేస్తున్న కార్మికులు

మెటల్ తప్ప కానరాని సిమెంట్

## విద్యుత్ ఛార్జీల పేరుతో నిలువు దోపిడీ

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మంతెన సీతారాం

ప్రజాశక్తి - భీమవరం

విద్యుత్ ఛార్జీల పేరుతో ప్రజలను ప్రభుత్వం దోచుకుంటుందని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మంతెన సీతారాం విమర్శించారు. మెంటేవారితోటలోని సిపిఎం జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యదర్శివర్గ సమావేశం శుక్రవారం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కవురు పెద్దిరాజు అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథి సీతారాం మాట్లాడుతూ ఒకవైపు పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలతో ప్రజలు సతమతమవుతుంటే మరోపక్క ప్రజలపై విద్యుత్ భారాలు మోపడం సమంజసం కాదన్నారు. శ్రామిక, మధ్యతరగతి ప్రజలు ఉపాధి లేక అరకొర జీతాలతో బాధపడుతూ బతక లేకుంటే విద్యుత్‌ఛార్జీలు, పెట్రో ధరలు, ఔషధాల ధరలు, చెత్త, ఇంటి పన్నుల భారాలు మోపి ప్రజలు బతకలేని స్థితికి రాష్ట్ర ప్రభుత్వం నెట్టివేసిందని విమర్శించారు. కేంద్రంలో మోడీ దేశ ప్రజలకు మంచి రోజులు వస్తాయని ఊదరగొట్టి ప్రభుత్వరంగ సంస్థలన్నింటినీ ప్రయివేటుపరం చేసి నిరుద్యోగాన్ని పెంచి పోషిస్తోందన్నారు. దేశ ప్రజల సంక్షేమాన్ని గాలికొదిలేసి మతాల మధ్య చిచ్చు పెడుతుందన్నారు. వీటి గురించి మాట్లాడిన ప్రజాస్వామ్యవాదులు, మేధావులు, పత్రికా సంస్థలపై కేసులు పెట్టి దాడులకు దిగుతోందన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వకుండా, విశాఖ ఉక్కుని అమ్మి, విశాఖ రైల్వేజోన్, కడప ఉక్కు ఫ్యాక్టరీ, పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులను గాలికొదిలేసి బిజెపి రాష్ట్రానికి తీరని ద్రోహం చేసిందన్నారు. జిల్లా కార్యదర్శి బి.బలరాం మాట్లాడుతూ జిల్లాలో సాగునీటి కొరత ఏర్పడిందన్నారు. తక్షణం ఈ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పాలకోడేరు, ఉండి, ఆకివీడు, కాళ్ల, వీరవాసరం, పెనుమంట్ర, ఆచంట, పోడూరు, పెనుగొండ, యలమంచిలి మండలాల్లోని కాలువ శివారు గ్రామాల్లో సాగునీరందక వరి చేలకు నష్టం వాటిల్లుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. వరిపంట ఈనిక, పొట్ట, పాలు పోసుకునే దశలో ఉందని, పూర్తిస్థాయిలో నీరందకపోతే పంట దిగుబడులపై తీవ్ర ప్రభావం ఉంటుందని, రైతాంగం నష్టపోతారని అన్నారు. జిల్లా అధికార యంత్రాంగం, నీటిపారుదల, వ్యవసాయ శాఖలు సమన్వయం చేసుకుని సాగునీటి కొరత లేకుండా, రైతులు నష్టపోకుండా చూడాలని కోరారు. జగనన్న కాలనీల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, రోడ్లు, డ్రెయినేజీలు, విద్యుత్ వంటి సమస్యలు పరిష్కరించాలన్నారు. టిడ్కో ఇళ్లు వెంటనే లబ్ధిదారులకు అందించాలని, సౌకర్యాలు కల్పించాలని కోరారు. సమావేశంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జెఎన్‌వి.గోపాలన్, కేతా గోపాలన్, బి.వాసుదేవరావు, కర్రి నాగేశ్వరరావు, పివి.ప్రతాప్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మంతెన సీతారాం

## డోర్ డెలివరీ బుకింగ్స్ చేయాలి

### డిపిటిఒ ఎ.వీరయ్యచౌదరి

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

ఆర్‌టిసి కార్గోలో ప్రతి ఉద్యోగి డోర్ డెలివరీ బుకింగ్స్ చేసి వినియోగదారుల్లో అవగాహన కల్పించాలని ప్రజారవాణా సంస్థ అధికారి (డిపిటిఒ) ఎ.వీరయ్య చౌదరి అన్నారు. శుక్రవారం తాడేపల్లిగూడెం డిపోను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్యారేజీ, కార్గో, ట్రాఫిక్ విభాగాల్లో ప్రయాణికులకు సౌకర్యవంతంగా సర్వీసులు అందిస్తూ సంస్థ ఆదాయాన్ని పెంచుకునేందుకు తగు సూచనలు చేశారు. ఈ నెల 26వ తేదీ నుంచి నవంబర్ 25 తేదీ వరకు జరిగే డోర్ డెలివరీ మాసోత్సవాల విజయవంతం చేయాలన్నారు. సెప్టెంబర్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన కండక్టర్లకు, ఇంధన పొదుపు చేసిన డ్రైవర్లకు నగదు బహుమతులను, ప్రశంసాపత్రాలను డిపిటిఒ వీరయ్యచౌదరి అందజేశారు. కార్యక్రమంలో తాడేపల్లిగూడెం డిపో మేనేజర్ యేలూరి సత్యనారాయణమూర్తి, గ్యారేజీ, ట్రాఫిక్ సూపర్‌వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

వినతి అందిస్తున్న నేతలు

## విద్యుద్దీపాలు, సీసీ కెమెరాల ఏర్పాటు కోరుతూ వినతి

ప్రజాశక్తి - తణుకు రూరల్

మినీబైపాస్ రోడ్డు పొడవునా విద్యుద్దీపాలు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, ఈ రోడ్డులో ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని సిపిఎం గ్రామ కార్యదర్శి బళ్ల చిన వీరభద్రరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆ పార్టీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ జూనియర్ అసిస్టెంట్ డి.ఫణీశ్రీకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వీరభద్రరావు మాట్లాడుతూ గ్రామంలో రద్దీగా ఉన్న ట్రాఫిక్ సమస్యను నివారించేందుకు గోస్తనీ కాలవ గట్టుని ఆనుకుని నిర్మించిన మినీ బైపాస్ రోడ్డు పొడవునా చీకటిగా ఉంటోందని, ఈ రోడ్డులో భారీ వాహనాలు వేగంగా రాకపోకలు సాగించడం వల్ల రాత్రి సమయాల్లో పలు రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని చెప్పారు. దీనికితోడు కొంతమంది ఆకతాయిలు చీకట్లో వాహనదారులను అడ్డగించి, బెదిరించి బలవంతంగా డబ్బులు వసూలు చేస్తున్నారనే ప్రచారం ఉందన్నారు. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకుని మినీ బైపాస్ రోడ్డు పొడవునా విద్యుద్దీపాలు, సీసీ కెమెరాలు, సిగ్నల్ లైట్లు ఏర్పాటు చేయాలని కోరారు. ఏడాది క్రితం పంచాయతీ అధికారులకు వినతిపత్రం అందించినా స్పందన లేదని, ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నేతలు వాసా వెంకటేశ్వరరావు, సోరపల్లి రామకృష్ణ, రేవడి అంజి, కె.వీరభద్రరావు. కరేళ్ల రాంబాబు, రేవడి వీరబాబు, పాలా సంతోష్ పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శులపై కలెక్టర్ ఆగ్రహం

**పాలకోడేరు కార్యదర్శిని ప్రభుత్వానికి సరెండర్ చేయాలని ఎంపిడిఒకు ఆదేశాలు**

**మోగల్లు కార్యదర్శి నగదు స్వాహాపై నివేదిక ఇవ్వాలని డిపిఒకు ఆదేశం**

**'జగనన్నకు చెబుదాం'లో కలెక్టర్ ప్రశాంతి**

ప్రజాశక్తి - పాలకోడేరు

'నా పేరు ఇంజేటి మరియమ్మ.. నేను పాలకోడేరు సర్పంచిని. నేను పెద్దగా చదువుకోలేదు.. అందుకనేమో పంచాయతీ కార్యదర్శి రమాలీల నా మాట వినడం లేదు.. చెప్పింది చేయడం లేదు.. చివరకు చేసిన పనులకు బిల్లులు కూడా చేయడం లేదు' అని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతికి చేతులు జోడించి పాలకోడేరు సర్పంచి ఇంజేటి మరియమ్మ, ఆమె భర్త లక్ష్మీపతి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో పాలకోడేరు పంచాయతీ కార్యదర్శి రమాలీలపై కలెక్టర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలు మీరేం చేస్తున్నారని డిపిఒ మల్లికార్జునరావు, ఎంపిడిఒ మురళీగంగాధర్‌రావు, ఇఒపిఆర్‌డి నాగేంద్రకుమార్‌ను ప్రశ్నించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రశాంతి, జాయింట్ కలెక్టర్ రామ్‌సుందర్‌రెడ్డితో కలిసి మండల ప్రజల నుంచి వచ్చిన 21 వినతలను స్వీకరించారు. జెడ్‌పిటిసి పెద్దిశెట్టి లక్ష్మీతులసి గొల్లలకోడేరు ఇన్‌ఛార్జి కార్యదర్శి, పాలకోడేరు పంచాయతీ కార్యదర్శి రమాలీలపై ఫిర్యాదు చేశారు. గ్రామంలో తాగునీటి చెరువులన్నీ గుర్రపుడెక్క, పిచ్చిమొక్కలతో నిండిపోయిందని, తాగునీరు కూడా పూర్తిస్థాయిలో సరఫరా చేయట్లేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. గ్రామానికి చెందిన రామభద్రరాజు తన ఇంటికి చేర్చి మరొక వ్యక్తి అనుమతులు లేకుండా ఇంటి నిర్మాణం చేస్తున్నారని, కాల్వగట్టుపై గోడ నిర్మించారని, దీనిపై ఆరు నెలల నుంచి పంచాయతీ కార్యదర్శికి చెబుతున్నా పట్టించుకోవట్లేదని ఫిర్యాదు చేశారు. దీనిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్ ప్రశాంతి పంచాయతీ కార్యదర్శి రమాలీలను విధుల నుంచి రిలీవ్ చేసి ప్రభుత్వానికి సరెండర్ చేయాలని ఎంపిడిఒకు ఆదేశాలు జారీ చేశారు. పాలకోడేరుకు చెందిన రైతులు కొత్తపల్లి కాశీవిశ్వనాథరాజు, గాదిరాజు రాంబాబు, దెందుకూరి వెంకటరాజుతోపాటు మరికొంతమంది రైతులు తమ పొలాలకు సాగునీరు అందట్లేదని, ఇరిగేషన్ ఎఇ అసలు పట్టించుకోవట్లేదని ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన కలెక్టర్ ఇరిగేషన్ ఇఇ దక్షిణామూర్తిని తక్షణం పంట పొలాలను, కాలువలను పరిశీలించి సాగునీరందించాలని ఆదేశించారు.

**మోగల్లు పంచాయతీ కార్యదర్శిపై నివేదిక పంపండి**

మోగల్లు పంచాయతీ కార్యదర్శి కనుమూరి వెంకటరాజుపై అదే గ్రామానికి చెందిన నేతల శ్యామ్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. పంచాయతీలో లావాదేవీలకు సంబంధించిన నగదును పంచాయతీ కార్యదర్శి తన సొంత బ్యాంక్ ఖాతాలో జమ చేసుకున్నారని, గతంలో చెరువులో చేప పిల్లలు వేయకుండానే వేసినట్లు చూపి అవినీతికి పాల్పడ్డారని పేర్కొన్నారు. దీనిపై అనేకసార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని తెలిపారు. దీంతో కార్యదర్శిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని డిపిఒ, ఇఒపిఆర్‌డిలను ప్రశ్నించారు. వారి నుంచి సరైన సమాధానం రాకపోవడంతో కలెక్టర్ అసహనం వ్యక్తం చేస్తూ పంచాయతీ కార్యదర్శులు అంతా ఇలానే పని చేస్తున్నారా అని మండిపడ్డారు. మోగల్లు పంచాయతీ కార్యదర్శిపై తక్షణం నివేదిక అందించాలని డిపిఒను ఆదేశించారు. శృంగవృక్షంలో డంపింగ్ యార్డు లేక ఇబ్బందులు పడుతున్నామని, స్థలం చూపినా, హైకోర్టుకు వెళ్లినా పట్టించుకోవడంలేదని ఆ గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు గులిపల్లి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి సోము రామకృష్ణ ఫిర్యాదు చేశారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ ప్రభుత్వ స్థలాలు ఎవరైనా ఆక్రమించుకుంటే పట్టించుకోరుగాని, ఇలాంటి వాటికి మాత్రం ఏవేవో చెబుతారని, వెంటనే సమస్య పరిష్కరించాలని తహశీల్దార్ షేక్ హుస్సేన్‌ను ఆదేశించారు. కుముదవల్లిలో అక్రమ లేఔట్లలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని, పంచాయతీ అధికారులు పట్టించుకోవట్లేదని ఆ గ్రామానికి చెందిన అశోక్‌కుమార్ ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమం ద్వారా ప్రజల నుండి స్వీకరించిన అర్జీలకు శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఒ దాసి రాజు, డిప్యూటీ ట్రెయినీ కలెక్టర్ కానాల సంగీత్‌మాధుర్, డిఎల్‌డిఒ కెసిహెచ్.అప్పారావు, వయోవృద్ధుల సంక్షేమ అప్పిలేటు ట్రిబ్యునల్ సభ్యులు మేళం దుర్గా ప్రసాద్ పాల్గొన్నారు.

వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్ ప్రశాంతి

వినతి అందిస్తున్న నేతలు

## చట్టప్రకారం బోనస్ ఇవ్వాలని సిఐటియు ధర్నా

ప్రజాశక్తి - తణుకు రూరల్

ప్రయివేట్ పరిశ్రమలు, విద్యాసంస్థల్లో దసరా నేపథ్యంలో చట్టప్రకారం బోనస్ ఇవ్వాలని, ఇవ్వని యాజమాన్యాలపై చర్యలు చేపట్టాలని సిఐటియు జిల్లా కార్యదర్శి పి.వి.ప్రతాప్ కార్మిక శాఖాధికారులను డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక కార్మిక శాఖ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో అన్ని పరిశ్రమలు, విద్యాసంస్థల్లో చట్టప్రకారం బోనస్ ఇవ్వాలని, చట్టాలు అమలు చేయని వారిపై చర్యలు తీసుకోవాలని, కార్మిక శాఖ చట్టాలు అమలు చేయించాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ తణుకు చుట్టుపక్కల ఉన్న అనేక పరిశ్రమల్లో చట్టాలు అమలు కావడం లేదన్నారు. దసరా సందర్భంగా ప్రతి సంవత్సరం బోనస్ చట్టం 1965 ప్రకారం ప్రతి కంపెనీలో పర్మినెంట్, క్యాజువల్, కాంట్రాక్టు కార్మికులందరికీ యాజమాన్యాలు బోనస్ ఇవ్వాలన్నారు. సెక్షన్ 31 ప్రకారం బోనస్ ప్రతి కార్మికుడి హక్కు అని అన్నారు. లాభాలు వస్తే 20 శాతం బోనస్ ఇవ్వాలని చట్టాలు చెబుతున్నాయని తెలిపారు. నెలకు ఆదాయం రూ.21 వేలలోపు ఉన్న అందరికీ చట్టం వర్తిస్తుందని తెలిపారు. రూ.21 వేలు దాటిన వారికి కూడా ఇన్సెంటివ్, ఎక్స్‌గ్రేషియా రూపంలో ఇవ్వవచ్చునన్నారు. కార్మిక చట్టాలు అమలు చేయించాల్సిన కార్మికశాఖ నిద్రావస్థలో ఉందని విమర్శించారు. చట్టాలు అమలు చేయని వారిపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. సిఐటియు జిల్లా నాయకులు పి.దక్షిణామూర్తి, పట్టణ కార్యదర్శి గుబ్బల గోపీ, నేతలు సిహెచ్.రామకష్ణ, ఎస్.బాలాజీ, పి.రామారావు, వి.రామలింగం, ఆంజనేయులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఛార్జీల పెంపుపై ప్రజాబ్యాలెట్

ప్రజాశక్తి - యలమంచిలి

విపరీతంగా పెరిగిపోయిన విద్యుత్ భారాలను నిరసిస్తూ శుక్రవారం మండలంలోని మేడపాడు సెంటర్‌లో సిపిఎం ఆధ్వర్యాన ప్రజాబ్యాలెట్ నిర్వహించారు. దీనిలో 221 మంది మంది పాల్గొనగా కరెంటు ఛార్జీలకు వ్యతిరేకంగా 218 మంది, అనుకూలంగా ఇద్దరు ఓటు వేశారు. మరొక ఓటు చెల్లనిదిగా తేలింది. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి కానేటి బాలరాజు మాట్లాడుతూ నవరత్నాలను గొప్పగా అమలు చేస్తున్నామని వైసిపి నాయకులు ప్రచారం చేసుకుంటున్నారని, ఒక చేత్తో ఇచ్చి మరో చేత్తో లాక్కునే విధంగా విద్యుత్ ఛార్జీల భారం మోపారని అన్నారు. వైసిపి పాలనపై ప్రజలు ఎంత వ్యతిరేకంగా ఉన్నారో ప్రజా బ్యాలెట్ స్పష్టం చేసిందన్నారు. ఇప్పటికైనా విద్యుత్ భారాలను ఉపసంహరించాలని కోరారు. కార్యక్రమంలో నేతలు మానవరపు సుబ్బారావు, దేవ సుధాకర్, గొల్ల ఏడుకొండలు, కేతా వాసు, వడ్డీకాసులు, కోర వెంకటేశ్వరరావు, యడ్ల మోహనరావు, గణపతి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

మేడపాడులో ప్రజాబ్యాలెట్ నిర్వహిస్తున్న నేతలు

# యుటిఎఫ్ నిరవధిక దీక్ష విరమణ

### భయపెట్టి ఉద్యమాలను ఆపలేరు - ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రామభద్రం

ప్రజాశక్తి - భీమవరం

పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరుతూ యుటిఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక నిరాహార దీక్షను నేతలు విరమించారు. స్థానిక యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో సిపిఎస్, జిపిఎస్ రద్దు చేసి ఒపిఎస్‌ను అమలు చేయాలని చేపట్టిన దీక్ష శుక్రవారం రెండో రోజు కొనసాగింది. యుటిఎఫ్ నేతలు, ఉపాధ్యాయులు దీక్షలో కూర్చున్నారు. భీమవరం టౌన్ సిఐ అడబాల కృష్ణమోహన్ దీక్షా శిబిరానికి వచ్చి దీక్షను విరమింపజేయాలని దీక్షాధారులను కోరారు. అనుమతులు లేకుండా దీక్షలు చేయడం సరైంది కాదన్నారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎకెవి.రామభద్రం మాట్లాడుతూ తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శాంతియుతంగా దీక్షలు చేస్తుంటే ప్రభుత్వం భగ్నం చేయడం దారుణమన్నారు. సమాజంలో నిరసన తెలిపే హక్కును రాజ్యాంగం కల్పించిందని, వైసిపి ప్రభుత్వం ఆ హక్కులను హరిస్తుందని విమర్శించారు. ఇచ్చిన హామీలు అమలు చేయమని అడగడమే తాము చేసిన తప్పా అని ప్రశ్నించారు. భయపెట్టడం, నిర్బంధించడం, అరెస్టులకు పాల్పడడం ప్రభుత్వానికి పరిపాటిగా మారిందన్నారు. తక్షణం ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం దీక్షలను విరమించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షులు రాజశేఖర్, కోశాధికారి సిహెచ్.పట్టాభిరామయ్య, జిల్లా కార్యదర్శులు రామకృష్ణప్రసాద్, సాయి రామప్రసాద్, కృష్ణంరాజు, నాగబాబు, త్రిమూర్తులు, స్వామి శ్రీనివాస్ పాల్గొన్నారు.

**పాలకొల్లు:** పాత పెన్షన్ విధానం అమలు చేయాలని, 2003 డిఎస్‌సి ఉపాధ్యాయులందరికీ తక్షణమే పాత పెన్షన్ అమలు చేయాలని ఎంఎల్‌సి షేక్ సాబ్జీ డిమాండ్ చేశారు. స్థానిక సమతా భవనంలో శుక్రవారం ప్రారంభమైన యుటిఎఫ్ దీక్షా శిబిరాన్ని ఆయన సందర్శించి మద్దతు తెలిపారు. ఈ దీక్షల్లో యలమంచిలి, పోడూరు, పాలకొల్లు రూరల్, పట్టణ నేతలు పాల్గొన్నారు. దీక్షలకు యుటిఎఫ్ సీనియర్ నేతలు వలవల శ్రీరామ్మూర్తి, ఎస్.జయప్రభ, జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి జామాను రామలక్ష్మణరావు, సిఐటియు నేతలు దేవ సుధాకర్, జవ్వాది శ్రీనివాస్, యర్రా అజయ్ కుమార్, కెవి.రాయపరాజు, పిజికె.గోఖలే సంఘీభావం తెలిపారు. ప్రారంభ సభకు యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి పి.క్రాంతికుమార్ అధ్యక్షత వహించారు. నేతలు జి.లక్ష్మీనారాయణ, దండు పద్మావతి, వై.ప్రభాకర్ శాస్త్రి, కె.త్రినాథ్, పిల్లి శ్రీనివాస్, వి.జగ్గారావు, ఇడివి.ప్రసాద్, పి.రామ్మూర్తినాయుడు మాట్లాడారు.

**తాడేపల్లిగూడెం:** పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని యుటిఎఫ్ ఆధ్వర్యాన దీక్షలను ఆ సంఘం జిల్లా కార్యదర్శి రత్నరాజు శుక్రవారం ప్రారంభించారు. దీక్షలకు రిటైర్డు ఎంఇఒ ఎవి.రామరాజు, బహుజనసేన రాష్ట్ర కన్వీనర్ గుంపుల సత్యకృష్ణ మద్దతు ప్రకటించారు. దీక్షల్లో నేతలు వెంకన్న, షేక్ సాహెబ్, పాలూరి రామకృష్ణ, కె.రామకృష్ణ, తిరుపతిరావు, ఎ.త్రిమూర్తులు, పి.రాజేశ్వరరావు, బి.సత్యనారాయణ పాల్గొన్నారు.

**నరసాపురం టౌన్:** ఒపిఎస్ అమలు కోరుతూ స్థానిక యుటిఎఫ్ భవనంలో నేతలు, ఉపాధ్యాయులు శుక్రవారం నిరవధిక నిరాహార దీక్ష చేపట్టారు. దీక్షా శిబిరాన్ని షేక్ సాబ్జీ సందర్శించి సంఘీభావం తెలిపారు. సిపిఎస్‌కు ప్రత్యామ్నాయం జిపిఎస్ కాదని, ఒపిఎస్ మాత్రమేనని, వెంటనే ఒపిఎస్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. దీక్షలను యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు ఎం.మార్కండేయులు ప్రారంభించారు. కార్యక్రమంలో అజయ్‌కుమార్, శ్యాంసన్, గాంధీ, శ్రీనివాస్, ఎం.రవికుమార్, సిహెచ్.సూర్యప్రకాష్, వై.శ్యాంబాబు, వై.క్రాంతికుమార్, టి.రామకృష్ణ, జి.నరసింహమూర్తి, స్వామి, సిహెచ్.కృష్ణమోహన్, ఎన్‌వి.సత్యనారాయణ, మాణిక్యాలరావు, వై.ధర్మారావు, ఎంవి.లక్ష్మీకళ, పి.లీలావతి, వి.రాజేశ్వరి, విజయకుమార్ పాల్గొన్నారు.

భీమవరం: నినదిస్తున్న యుటిఎఫ్ నేతలు

పాలకొల్లు: సంఘీభావం తెలిపి మాట్లాడుతున్న ఎంఎల్‌సి సాబ్జీ

## ఆదర్శనీయులు.. అంబేద్కర్

### విగ్రహావిష్కరణ సభలో మండలి ఛైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు

ప్రజాశక్తి - ఆకివీడు

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ ఆశయాలను అందరూ ఆదర్శంగా తీసుకుని పని చేయాలని రాష్ట్ర శాసనమండలి ఛైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు కోరారు. స్థానిక సమతానగర్‌లో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున, వైసిపి ఉండి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పివిఎల్.నరసింహారాజుతో కలిసి ఆయన శుక్రవారం ఆవిష్కరించారు. అనంతరం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మోషేన్‌రాజు మాట్లాడుతూ పురుషులతో సమానంగా మహిళలు ఎదగడానికి, మహిళల హక్కులను కాపాడడానికి, ప్రజాస్వామ్య దేశం ఏర్పాటు కావడానికి అంబేద్కర్ కారకులు అని నేడు అందరికీ తెలుస్తుందన్నారు. దళితులు, పేదలు రాజకీయాల్లోకి రావాలని, లేనిపక్షంలో అసమర్థులు రాజకీయాలను ఏలతారని, అది దేశానికి ఎంతో నష్టదాయకమని అంబేద్కర్ చెప్పేవారని గుర్తు చేశారు. దాని దృష్టిలో పెట్టుకుని వైసిపి ప్రభుత్వం అన్ని తరగతుల ప్రజలకు అవకాశాలు కల్పిస్తోందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తెలంగాణలో నిర్మించిన అంబేద్కర్ విగ్రహం కంటే ఎత్తయిన విగ్రహాన్ని విజయవాడ నగరం మధ్యలో ఆవిష్కరించనున్నారన్నారు. సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి నాగార్జున మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచన విధానాన్ని వివరించారు. కార్యక్రమంలో వైసిపి నేత, జెడ్‌పిటిసి వేగేశ్న వెంకటరాజు (యండగండి శ్రీను), గోకరాజు రామరాజు, నగర పంచాయతీ ఛైర్‌పర్సన్ జామి హైమావతి, ఎఎంసి ఛైర్మన్ షేక్ రసూల్‌బీబీ, నేత అంబటి రమేష్, వైస్ ఛైర్‌పర్సన్ వంగా ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న శాసనమండలి ఛైర్మన్ కొయ్యే మోషేనురాజు

## పాఠశాలకు ఇన్వర్టర్ అందజేత

ప్రజాశక్తి – పోడూరు

పోడూరు కల్నల్ డిఎస్.రాజు జెడ్‌పి హైస్కూల్‌కు కవిటం పరకాల ట్రస్ట్ రూ.16 వేల విలువైన ఇన్వర్టర్‌ను బహూకరించారు. ట్రస్ట్ అందజేసిన ఇన్వర్టర్‌ను హైస్కూల్ హెచ్‌ఎం ఐ.నాగార్జున రాజు శుక్రవారం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరకాల ట్రస్ట్ ప్రభుత్వ పాఠశాలకు, పేద విద్యార్థులకు అందిస్తున్న సహకారాన్ని ప్రశంసించారు. ట్రస్ట్ గతేడాది తమ హైస్కూల్‌కు రూ.18 వేల విలువైన కంప్యూటర్ ప్రింటర్, ఇద్దరు ప్రతిభ వంతులైన విద్యార్థులకు రూ.13 వేలు విలువైన సైకిళ్లను అందజేసిందని తెలిపారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ఛైర్మన్ పరకాల సూర్య మోహన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

అంగన్‌వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన పౌష్టికాహార ప్రదర్శన

## పొలమూరులో పౌష్టికాహార ప్రదర్శన

ప్రజాశక్తి – పెనుమంట్ర

పొలమూరులో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రెండో రోజు అంగన్‌వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన పౌష్టికాహార ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ముఖ్యంగా పౌష్టికాహారంలో బాలామృతంతో గులాబ్జామ్, బిర్యానీ, ఉలవచారు, రాగి జొన్నల సంగటి, జొన్న పిండి, వేరుశనగ లడ్డు, రాగి వేరుశనగ, జీడిపప్పు నువ్వుల లడ్డు, స్వీట్ కార్న్ గారెలు తదితర 40 ఆహార పదార్థాలు స్థానికులకు నోరూరించాయి. ఈ సందర్భంగా శిబిరానికి విచ్చేసిన మహిళలు వీటి రుచికి దాసోహం అయ్యారు. వీటిని తయారుచేసిన పొలమూరు అంగన్‌వాడీ కార్యకర్తలను ప్రజా ప్రతినిధులు, అధికారులు, స్థానికులు అభినందించారు.

## 'చంద్రబాబు ప్రాణాలకు ముప్పు'

**ఆచంట:** రాజమండ్రి జైల్లో చంద్రబాబు ప్రాణాలకు ముప్పు ఉందని, ఆయన ఆరోగ్యంపై వాస్తవాలను దాస్తున్నారని మాజీ మంత్రి పితాని సత్యనారాయణ విమర్శించారు. చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా 38వ రోజు రిలే దీక్షలు కొనసాగాయి. ఈ సందర్భంగా దీక్ష చేస్తున్న వారికి పితాని కండువాలు కప్పి సంఘీభావం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి బిజెపితో లోపాయికారు ఒప్పందం కుదుర్చుకుని చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టారన్నారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి ఉప్పలపాటి సురేష్‌బాబు, ఎంపిపి దిగమర్తి సూర్యకుమారి, మండల నాయకులు కేతా మీరయ్య, జక్కంశెట్టి సత్యనారాయణ పాల్గొన్నారు.

**పాలకొల్లు :** జగన్ పాలనకు వ్యతిరేకంగా చంద్రబాబుతోనే మేమంతా అంటూ ఎంఎల్‌ఎ నిమ్మల రామానాయుడు ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షకు దళిత నాయకులు సంఘీభావం తెలిపారు. అంబేద్కర్ కాలి గోటికి సరిపోని జగన్ అంబేద్కర్ విదేశీ విద్యకు, అంబేద్కర్ పేరు తొలగించి తన పేరు పెట్టుకున్న జగన్ ను దళితులు క్షమించరని హెచ్చరించారు.

## కోమటిగుంటలో 108 కేజీల లడ్డూ ఏర్పాటు

**కాళ్ల:** కోమటిగుంటలో దసరా ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం కనకదుర్గమ్మవారి ఆలయంలో రామాలయం కమిటీ ఆధ్వర్యంలోసామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. మూలా నక్షత్రం కావడంతో 108 కేజీల లడ్డూను దాతల సహకారంతో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు యలమంచిలి వెంకటరమణ, యలమంచిలి రామాంజనేయులు, ఆలయ కమిటీ సభ్యులు గుర్రం వెంకట సత్యనారాయణ, పులమంతుల ఏసురాజు, మంతెన నాగ ఆంజినేయులు, యలమంచిలి బాబ్జి, కాపుశెట్టి సత్యనారాయణ, యలమంచిలి గణపతి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జుత్తిగ నరసింహమూర్తి

## గీత కార్మికులను ఆదుకోవాలి

**పాలకొల్లు రూరల్:** గీత వృత్తిని పరిరక్షించి, గీత కార్మికులను ఆదుకోవాలని గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కామన మునిస్వామి తెలిపారు. అరట్లకట్ట గ్రామంలో అబ్కారీ అధికారులను గజగజ లాడించిన పోరాట యోధుడు చింతపల్లి కడమ్మ స్మారక స్తూపం వద్ద సంఘం జిల్లా అధ్యక్షులు కామన మునిస్వామి అధ్యక్షతన సభ జరిగింది. ఈ సందర్భంగాసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహమూర్తి మాట్లాడుతూ తరాలు మారుతున్నాయి, పాలకులు మారుతున్నారు గానీ గీత వృత్తి రక్షణ, ఉపాధి గురించి ఆలోచించే పాలకులు లేకపోవడం దురదృష్టకరమని తెలిపారు. వైసిపి ప్రభుత్వం మద్యం వరదలా పారిస్తోందన్నారు. నాలుగున్నరేళ్లలో వైసిపి ప్రభుత్వం గీతన్నలకు చేసిందేమీ లేదన్నారు. కల్లుగీత వృత్తి రక్షణలో కేరళ ఆదర్శంగా ఉందన్నారు. వైసిపి ప్రభుత్వంలో గీత కార్మికులు ఉపాధి కోల్పోయి సంక్షోభంలో ఉన్నారన్నారు. సంఘం జిల్లా అధ్యక్షులు కామన మునిస్వామి మాట్లాడుతూ 2022 అక్టోబర్‌లో ప్రకటించిన పాలసీలో ఎక్స్‌గ్రేషియో రూ.10 లక్షలు ఇస్తామని ప్రకటించారు కానీ విధి విధానాలు ఈ రోజుకూ ప్రకటించక పోవడం బాధాకరమన్నారు. తక్షణం వారిని ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బొక్కా చంటి, చింతపల్లి లక్ష్మీకుమారి, చింతపల్లి శ్రీను, కడలి పాండు, బొంతు శ్రీను, ఏడుకొండలు, బాలాజీ, సత్తిరాజు పాల్గొన్నారు.

## విష్ణులో ఫ్రెషర్స్ డే వేడుకలు

**భీమవరం రూరల్ :** ఎడ్యుకేషనల్ సొసైటీ వారి విష్ణు ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో శుక్రవారం ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు కళాశాల డైరెక్టర్, ప్రిన్సిపల్ దశిక సూర్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా దశిక సూర్యనారాయణ మాట్లాడుతూ కళాశాలలో విద్యార్థులు 'ప్రెషర్స్ డే' వేడుకలు జరపడం తద్వారా సీనియర్స్, జూనియర్స్ మధ్య స్నేహ సంబంధాలు నెలకొంటాయన్నారు. భవిష్యత్తులో తమ కళాశాలను రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలపడమే లక్ష్యమన్నారు. ప్రతి విద్యార్థీ క్రమశిక్షణ అలవర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ కె.శ్రీనివాస్, వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.

## సాగు నీరందించాలని నిరసన

**యలమంచిలి:** సార్వాకు సాగునీరందించలేని అసమర్థ ప్రభుత్వం వైసిపి ప్రభుత్వమని ఎంఎల్‌ఎ నిమ్మల రామానాయుడు విమర్శించారు. శుక్రవారం మేడపాడు, నేరేడుమిల్లి, పెనుమర్రు గ్రామాల్లో నీరులేక ఎండుతున్న వరి పొలాలను పరిశీలించారు. అనంతరం స్థానిక రైతులతో కలిసి మేడపాడు, దొడ్డిపట్ల రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రామానాయుడు మాట్లాడారు. గతంలో ఎన్నడూ చూడని విచిత్ర పరిస్థితి వైసిపి పాలనలో చూస్తున్నామన్నారు. ఆయన వెంట మాజీ జెడ్‌పిటిసి వారం నాని టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## వైద్య సేవలు విస్తరించాలి

### ఎస్‌ఎల్‌జి హాస్పిటల్ అధినేత దండు శివరామరాజు

**భీమవరం రూరల్:** పేద, మధ్యతరగతి ప్రజలకు వైద్య సేవలు విస్తరించాలని శ్రీ లక్ష్మీ గాయత్రి హాస్పిటల్స్ అధినేత దండు శివరామరాజు అన్నారు. శుక్రవారం మెంటేవారితోటలోని అల్లూరి సీతారామరాజు, భగత్‌సింగ్ వైద్య సహాయ కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా శివరామరాజు మాట్లాడుతూ ఎస్‌ఎల్‌జి హాస్పిటల్స్, వసుధ ఫౌండేషన్ సహకారంతో నిర్వహిస్తున్న ఈ వైద్య సహాయ కేంద్రంలో భీమవరంలో వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. కేన్సర్, గుండె, కిడ్నీ, న్యూరో తదితర వ్యాధులకు సంబంధించి హైదరాబాదులోని తమ శ్రీ లక్ష్మీ గాయత్రి మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో వైద్య సేవలందిస్తున్నామన్నారు. ఆపరేషన్లు, చికిత్స ఆరోగ్యశ్రీలో కూడా అందిస్తున్నామని వివరించారు. వైద్య సహాయ కేంద్రానికి వస్తున్న రోగుల రిజిస్టర్, ల్యాబ్, జనరిక్ మెడికల్ స్టోర్‌ను ఆయన సందర్శించారు. వసుధ ఫౌండేషన్ కన్వీనర్ ఇందుకూరి ప్రసాద్‌రాజు, అల్లూరి సీతారామరాజు, భగత్‌సింగ్ వైద్య సేవా విజ్ఞాన కేంద్రం ట్రస్ట్ సభ్యులు జెఎన్‌వి.గోపాలన్, వి.రాధాకృష్ణ, ఎస్‌ఎల్‌జి హాస్పిటల్ ప్రతినిధి వై.రణదేవ్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు
ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814

# వైఎన్‌కు 'ఎ' గ్రేడ్ కళాశాలగా గుర్తింపు

ప్రజాశక్తి – నరసాపురం

ఇటీవల నెక్ పీర్ టీం తమ కళాశాలను పరిశీలించి ఎ ప్లస్ కళాశాలగా గుర్తించిందని, నాలుగో సారి తమ కళాశాలకు గుర్తింపు వచ్చిందని, చాలా ఆనందంగా ఉందని వైఎన్ కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ చినమిల్లి సత్యనారాయణరావు అన్నారు. నెక్ పీర్ టీం ఛైర్మన్‌గా హిమాచల్‌ప్రదేశ్ టెక్నికల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య శశి కుమార్ ధిమాన్, న్యూ ఢిల్లీ లోని జామియా మిల్లియా ఇస్లామియాకు చెందిన డీన్ ఆచార్య అఫ్తాబ్ ఆలమ్ మెంబర్ కోఆర్డినేటర్, మరియు జమ్మూ అండ్ కాశ్మీర్ లోని బారాముల్లా గవర్నమెంట్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య మొహమ్మద్ ఫరూక్ రాథార్ టీం కళాశాలలోని విద్యార్థులకు కల్పిస్తున్న మౌలిక వసతులను, క్వాలిటీ ఎడ్యుకేషన్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా చినమిల్లి సత్యనారాయణరావు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పటివరకూ మొత్తం మూడు మైనార్టీ ఇనిస్టిట్యూషన్‌కు ఏ గ్రేడ్ కళాశాలగా గుర్తింపు పొందితే, నాన్ మైనార్టీ ఇనిస్టిట్యూషన్‌లో వైఎన్ కళాశాల ప్రథమం కావడం విశేషమన్నారు. ఈ గుర్తింపునకు కళాశాల గవర్నింగ్ బాడీ మెంబర్స్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది కృషి చాలా ఉందన్నారు. సమావేశంలో కళాశాల వైస్ ప్రెసిడెంట్ పొన్నపల్లి శ్రీరామారావు, కోశాధికారి పోలిశెట్టి శ్రీధర్ రామారావు, కళాశాల ప్రిన్సిపల్ ఎపివి.అప్పారావు పాల్గొన్నారు.

నెక్ గుర్తింపు పత్రాన్ని అందుకుంటున్న చినమిల్లి సత్యనారాయణ

# కొణితివాడలో వైఎస్ఆర్ విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి – వీరవాసరం

రైతు పక్షపాతి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని ఎంఎల్‌ఎ గ్రంధి శ్రీనివాస్ అన్నారు. కొణితివాడలో రైతు భరోసా కేంద్రం వద్ద వైఎస్.రాజశేఖర్‌రెడ్డి విగ్రహాన్ని శుక్రవారం ఎంఎల్‌ఎ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మాట్లాడుతూ ఎటువంటి పక్షపాతం లేకుండా బడుగు, బలహీన వర్గాలకు, మహిళలకు, అన్ని రంగాల అభివృద్ధికి రాజశేఖర్‌రెడ్డి [illegible] పరిపాలనలో రారాజుగా వైఎస్ఆర్ అన్నారు. ప్రతి కుటుంబమూ ఆర్థికంగా బాగుపడాలనే ఆలోచనతో పాలన సాగించి ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచారన్నారు. ప్రతి ఒక్కరికీ ఆరోగ్య భద్రత కల్పించే భాగంగా ఆరోగ్యశ్రీని తీసుకొచ్చారన్నారు. అనంతరం రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచులు ఖీశెట్టి లక్ష్మీ నల్లిమిల్లి వేణుక, వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ గొలగాని సత్యనారాయణ, ఎఎంసి ఛైర్మన్ కోటిపల్లి బాబు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎంఎల్‌ఎ గ్రంధి

# సంక్షేమ పథకాలపై అవగాహనుండాలి

## ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు

ప్రజాశక్తి – నరసాపురం రూరల్

పేదలు ఒక్క పైసా కూడా ఖర్చు పెట్టకుండా ఆరోగ్యశ్రీ ద్వారా వైద్యం పొందొచ్చని ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. వేములదీవి తూర్పు సచివాలయం వద్ద శుక్రవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంపును ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి అవగాహన కలిగిఉండాలన్నారు. ముఖ్యమంత్రి జగన్ విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో వచ్చిన వారందరికీ వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేయడం జరుగుతుందన్నారు. ముందుగా గ్రామంలో రూ.30 లక్షలతో నిర్మించిన పలు సిమెంటు రోడ్లను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి ఛైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, జెడ్‌పిటిసి బొక్కా రాధాకృష్ణ, వైస్ ఎంపిపి ఉంగరాల రమేష్ నాయుడు పాల్గొన్నారు.

**తాడేపల్లిగూడెం :** ఆరోగ్య సురక్ష కార్యక్రమం గూడెం నియుజకవర్గంలో గొప్ప ఫలితాలను ఇస్తోందని వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడు తెన్నేటి జగ్జీవన్ తెలిపారు. స్థానిక 13వ వార్డులో శుక్రవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆ వార్డు ఇన్‌ఛార్జి తెన్నేటి జగ్జీవన్ సందర్శించి స్థానికులకు చేస్తున్న వైద్య పరీక్షలు, ఇస్తున్న మందులను పరిశీలించారు. అలాగే అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు, బాలింతలకు అందుతున్న పౌష్టికాహారం నాణ్యతను పరిశీలంచారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడారు. ప్రతి వార్డులో, ప్రతి గ్రామంలో ప్రజలకు మల్టీ స్పెషాల్టీ వైద్య సేవలందించడమే ఆరోగ్య సురక్ష ముఖ్యోద్దేశమన్నారు. మున్సిపల్ అస్టెంట్ కమిషనర్ గోపాలరావు, ఆరోగ్య శాఖ నోడల్ ఆఫీసర్ రవికుమార్, మున్సిపల్ ఎఎస్ఒ సురేష్ మాట్లాడారు. కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్ ధర్నాల శేఖర్, వార్డు అడ్మిన్ సెక్రటరీ ఎస్.సూర్య, హెల్త్ సెక్రటరీ శారద పాల్గొన్నారు.

**పోడూరు:** అందరికీ సంపూర్ణ ఆరోగ్యం అందించాలనే ఉద్దేశంతో సిఎం జగన్మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని వైసిపి పాలకొల్లు ఇన్‌ఛార్జి గుడాల గోపి అన్నారు. పెనుమదంలో శుక్రవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో గుడాల గోపి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిఎంఎస్ ఛైర్మన్ యడ్ల తాతాజీ, జెడ్‌పిటిసి గుంటూరి పెద్దిరాజు, ఎంపిపి సబ్బితి సుమంగళి, తహశీల్దార్ ఆర్‌వి.కృష్ణారావు పాల్గొన్నారు.

**వీరవాసరం:** ఆరోగ్యమే మహాభాగ్యమని, ప్రజారోగ్యమే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పనిచేస్తున్నారని ప్రభుత్వ విప్, ఎంఎల్‌ఎ గ్రంధి శ్రీనివాస్ అన్నారు. నందమూరి గరువు గ్రామపంచాయతీ పరిధిలో సచివాలయం వద్ద శుక్రవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ప్రభుత్వ విప్ గ్రంధి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యవంతంగా ఉండాలని, చిన్నపాటి అనారోగ్య సమస్యలు తలెత్తినా ప్రజలు ఎటువంటి ఇబ్బందులు పడకుండా ఉచిత వైద్యాన్ని పొందే విధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి ఛైర్మన్ కోటిపల్లి బాబు, తహశీల్దార్ ఎం.సుందర్రాజు, ఎంపిడిఒ జ్యోతి, గ్రామ సర్పంచి మేకల వెంకటేశ్వరరావు, పార్టీ మండల కన్వీనర్ కడలి ధర్మారావు, చికిలే మంగతాయారు పాల్గొన్నారు.

**పాలకొల్లు :** జగన్ ప్రభుత్వం విద్యతోపాటు వైద్యం, ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యతిస్తోందని వైసిపి ఇన్‌ఛార్జి గుడాల గోపీ చెప్పారు. పాలకొల్లు సుభాష్‌చంద్రబోస్ స్కూల్లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆయన శుక్రవారం పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నేతలు

# న్యాయమే గెలిచింది

## ఆక్వా ఫుడ్ పార్క్ వ్యతిరేక ఉద్యమ నేతలపై కేసు కొట్టివేత

ప్రజాశక్తి – నరసాపురం టౌన్

గోదావరి మెగా ఆక్వా ఫుడ్ పార్క్ వ్యతిరేక ఉద్యమ నేతలపై 2016లో మోపిన హత్యాయత్నం కేసులను కోర్టు కొట్టివేసింది. ఈ కేసులో అప్పట్లో ఆరేటి వాసు, ముచ్చర్ల త్రిమూర్తులు తదితరులు 53 రోజులు జైల్లో కూడా ఉన్నారు. ఈ కేసుపై వాదోపవాదాల అనంతరం శుక్రవారం అసిస్టెంట్ సెషన్ జడ్జి తీర్పునిచ్చారు. కేసును కొట్టివేస్తూ తీర్పునిచ్చారు. ఈ సందర్భంగా పోరాట కమిటీ నాయకులు ఆరేటి వాసు, ముచ్చర్ల త్రిమూర్తులు మాట్లాడుతూ ఫ్యాక్టరీ యాజమాన్యం తమ గ్రామస్తులపై అక్రమంగా పలు కేసులు పెట్టిందని, ఈ కేసులో కూడా సాక్షులను బెదిరించి, డబ్బు ఆశ చూపి తప్పుడు సాక్ష్యాలు చెప్పించారని, తమకు శిక్ష పడేలా చేసేందుకు శతావిధాలుగా ప్రయత్నాలు చేశారని ఆరోపించారు. అయితే చివరికి న్యాయమే గెలిచిందని అన్నారు. తమ గ్రామాల కోసం పోరాటం చేస్తూనే ఉంటామన్నారు. ఇదేవిధంగా మిగిలిన కేసులు కూడా నిలబడవని అభిప్రాయపడ్డారు. ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకుని వాదించిన లాయర్ పూరిళ్ల శ్రీనివాస్‌ను తుందుర్రు, జొన్నలగరువు, కె.బేతపూడి గ్రామాల పెద్దలు, ప్రజలు, పోరాట కమిటీ నాయకులు ప్రత్యేకంగా అభినందించారు. వైసిపి ప్రభుత్వం ఇప్పటికైనా మిగిలిన కేసులు ఎత్తివేయాలని, సిఎం జగన్ నాడు ప్రతిపక్ష నేతగా ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని కోరారు.

# ఉమ్మడి కార్యాచరణతో ముందుకు

ప్రజాశక్తి – కాళ్ల

రానున్న ఎన్నికల్లో టిడిపి, జనసేన ఉమ్మడి కార్యాచరణతో ముందు కెళ్తాయని ఎంఎల్‌ఎ మంతెన రామరాజు అన్నారు. పెదఅమిరంలో ఎంఎల్‌ఎ రామరాజు ఆధ్వర్యంలో ఇంటింటికీ 'బాబుతో నేను' కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఆయనకు మహిళలు హారతులు పట్టి స్వాగతం పలికారు. ఇంటింటికీ వెళ్లి సమస్యలు తెలుసుకోవడంతో పాటు కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మొక్క జొన్న పొత్తులు కాల్చి వ్యాపారుల సమస్యలను ఎంఎల్‌ఎ అడిగి తెలుసుకుని మాట్లాడారు. టిడిపి, జనసేన కలిసి పోటీ చేస్తాయని చెప్పడం మంచి పరిణామం అన్నారు. ఏ సమయంలో ఎన్నికలు జరిగిన చంద్రబాబు నాయుడిని ముఖ్యమంత్రి చేయడానికి ప్రజలందరూ సంసిద్ధంగా ఉన్నారన్నారు. ప్రతి గ్రామంలో బాబుతో నేను, ఇంటింటికి రాంబాబు కార్యక్రమాలను విజయవంతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు జివి.నాగేశ్వరరావు, కతారి నరసింహరాజు, వేగేశ్న మురళీకృష్ణంరాజు, కాలువ వెంకట్రావు, గండి నందిరాజు, పుప్పాల బుజ్జి, తోట ఫణిబాబు పాల్గొన్నారు.

మొక్కజొన్న పొత్తు కాల్చుతున్న ఎంఎల్‌ఎ రామరాజు

**భీమవరం రూరల్ :** చంద్రబాబు అక్రమ అరెస్టుపై టిడిపి జిల్లా అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి ఆధ్వర్యంలో బాబుతో నేను కరపత్రాల పంపిణీ కార్యక్రమం నరసయ్య అగ్రహారం 4వ వార్డులో పట్టణ అధ్యక్షుడు ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేయడంతో ఆందోళనకు గురై మరణించిన కుటుంబాల వారిని చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి నిజం గెలవాలి యాత్రతో పరామర్శించనున్నారని తెలిపారు. ఈ పర్యటనను టిడిపి కుటుంబ సభ్యులందరూ జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర కార్యదర్శి వేండ్ర శ్రీనివాస్ మాట్లాడుతూ చంద్రబాబు అక్రమ కేసుల నుండి న్యాయస్థానాల్లో ఉపశమనం కలగనుందని తెలిపారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు, టిడిపి నాయకులు మాదాసు కనకదుర్గ, సయ్యద్ నసీమాబేగం, ఎండి షబీనా పాల్గొన్నారు.

HDFC BANK
హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్ లిమిటెడ్.
బ్రాంచి చిరునామా: 1వ అంతస్తు, శ్రీ హరీ టవర్స్, నెం.59ఏ-1-5/1, మేరీస్ స్టెల్లా కాలేజ్ ప్రక్కన, విజయవాడ-520008, ఫోన్: 0866-2429130.
రిజిస్టర్డు ఆఫీసు: హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్ హౌస్, సేనపతి బపత్ మార్గ్, లోవర్ పెరల్ (పడమర), ముంబాయి-400013.
CIN: L65920MH1994PLC080618, Website: www.hdfcbank.com

స్థిరాస్తుల యొక్క వేలం కొరకు అమ్మకం ప్రకటన (కేవలం ఇ-బిడ్డింగ్ ద్వారా మాత్రమే అమ్మకం)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) నందలి నిబంధనలతో చదువుకోవల్సిన సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం నోటీసు.
సాధారణ ప్రజానీకానికి ముఖ్యంగా కాలమ్ (ఎ)లో సూచించబడిన ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టబడిన / చార్జీచేయబడిన కాలమ్ (సి)లో వివరించబడిన దిగువనీయబడిన స్థిర ఆస్తి (ఆస్తులు) హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్ లిమిటెడ్ సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారిచే కాలమ్ (డి)లో తెలిపిన విధంగా సంబావిత / భౌతిక స్వాధీనత చేపట్టబడినవి. (పూర్వపు హెచ్.డి.ఎఫ్.సి లిమిటెడ్ ను హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్‌తో విలీనం చేయబడింది, గౌరవనీయమైన యన్.సి.ఎల్.టి-ముంబై 17 మార్చి 2023 నాటి ఆర్డర్ ద్వారా ఆమోదించబడిన సమ్మేళనం పథకం ద్వారా పరిమితం చేయబడింది). అవి దిగువ తెలిపిన వివరాల ప్రకారం **"ఎక్కడ ఏది ఎలా ఉన్నది, అక్కడ అది అలానే స్థితి లో"** (హెచ్.డి.ఎఫ్.సి) సెక్యూర్డ్ క్రెడిటార్ ద్వారా విక్రయించబడతాయి.
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) క్రింద కాలమ్ (ఎ) లో సూచించిన ఋణగ్రహీత(లు)/ తనఖాదారు(లు) / సంబంధిత ఋణగ్రహీత(లు) / తనఖా ఋణగ్రహీత(లు) (మరణించినందున) యొక్క చట్టబద్ధవారసులు, చట్టబద్ధ ప్రతినిధులు (తెల్సిన లేదా తెలియనివారైనా), ఎగ్జిక్యూటరు(లు), అడ్మినిస్ట్రేటరు(లు), ఉత్తరాధికారు(లు) మరియు అసైన్(ల)కు సందర్భాన్నిబట్టి ఇందుమూలముగా తెలియజేయడమైనది. అమ్మకం యొక్క వివరమైన నియమనిబంధనల కొరకు హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్ లిమిటెడ్ సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్ అనగా www.hdfcbank.com లో ఇవ్వబడిన లింకును చూడండి.

| క్ర. సం. | (ఎ) | (బి) | (సి) | (డి) | (ఇ) | (ఎఫ్) | (జి) | (హెచ్) | (ఐ) |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | ఋణగ్రహీత(ల)/తనఖా ఋణగ్రహీత(ల)/ గ్యారంటరు(ల)/సంబంధిత ఋణగ్రహీత(ల)/ తనఖా ఋణగ్రహీత(ల)/గ్యారంటరు(ల) (మరణించినందున) యొక్క చట్టబద్ధ వారసులు, చట్టబద్ధ ప్రతినిధులు (తెల్సిన లేదా తెలియనివారైనా), ఎగ్జిక్యూటరు(లు), అడ్మినిస్ట్రేటరు(లు), ఉత్తరాధికారు(లు) మరియు అసైన్(ల) పేర్లు సందర్భాన్ని బట్టి. | రాబట్టుకొవల్సిన బకాయిలు (హామీగల రుణం) (రూ.) | స్థిరాస్తి వివరాలు/హామీగల ఆస్తి వివరము 1 చ.మీటర్ 10.76 చ.అ.లకు సమానం) | స్వాధీనత రకం | రిజర్వ్ ధర | ధరావతు (రూ.) | వేలం తేది మరియు సమయం | తనిఖీ తేది | బిడ్స్ దాఖలుకు చివరి తేది: |
| 1 | శ్రీమతి పిండి సలోమీ (ఋణగ్రహీత), శ్రీ పిండి స్టిఫెన్ (సహ-ఋణగ్రహీత) & మెస్సర్స్ షైన్ క్యాస్టిల్ హోమ్ గెస్ట్ హౌస్ (సహ-ఋణగ్రహీత) | ది. 31-డిసెంబర్-21* నాటికి బకాయి రూ.84,26,955/- | కృష్ణాజిల్లా, పటమట యస్.ఆర్.ఓ, విజయవాడ టౌన్, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ లిమిట్స్, పటమట, సర్వే నెం.171/4, మున్సిపల్ వార్డు నెం.29, పాత అసెస్మెంట్ నెం.36075/1, క్రొత్త అసెస్మెంట్ నెం.596231, డోర్.నెం.56-15-41, మొత్తం 524 చ.గ.లు లేదా 438.132 చ.మీ.లలో 80 చ.గ.లు లేదా 66.890 చ.మీ.ల అవిభాజ్యపు స్థలంలో 100 చ.అ.ల పార్కింగ్ ఏరియా, 1850 చ.అ.ల (కామన్ ఏరియాతో గల ప్లింత్ ఏరియా)తో గల "సాయి మిత్ర రెసిడెన్సి" క్రింది అంతస్తులోని ఫ్లాట్ నెం.జి-1 ఈ దిగువ హద్దులలో మొత్తం భూమికి హద్దులు: **తూర్పు:** మున్సిపల్ కార్పొరేషన్ రోడ్డు, **దక్షిణం:** కటకం గురవయ్య గారి ఆస్తి, **పడమర:** శ్రీ విహార్ అపార్ట్‌మెంట్ వారి ఆస్తి, **ఉత్తరం:** గణపతి సచ్చిదానంద జ్ఞానబోధ సభా ట్రస్ట్ వారి ఆస్తి. సాయి మిత్ర రెసిడెన్సి, క్రింది అంతస్తు, ఫ్లాట్ నెం.జి-1కు హద్దులు: **తూర్పు:** మెట్లు మరియు ఉమ్మడి పార్కింగ్, **దక్షిణం:** కటకం గురవయ్య గారి ఆస్తి, **పడమర:** శ్రీ విహార్ అపార్ట్‌మెంట్ కాంపౌండ్ గోడ, **ఉత్తరం:** గణపతి సచ్చిదానంద జ్ఞానబోధ సభా ట్రస్ట్ వారి ఆస్తి. సంప్రదించవలసిన వ్యక్తి: భరత్ - మొబైల్ నెం. 9426794680. | భౌతికంగ | రూ. 80,00,000/- (ఎనభై లక్షల రూపాయలు మాత్రమే) | రూ. 8,00,000/- (ఎనిమిది లక్షల రూపాయలు మాత్రమే) | 15-11-2023 నాటి ఉ 11.00 గం॥ల నుండి 12.00 గం॥ మధ్య (5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో అమ్మకం ముగిసే వరకు) | 06-11-2023 ఉ॥ 11 గం॥ల నుండి సా॥ 4 గం॥ల మధ్య | 14-11-2023 నాటి సాయంత్రం 05.15 లోగా |

*చెల్లింపు మరియు / లేదా వసూలు తేది వరకు వర్తించు విధంగా సాలుకు 18% చొప్పున తదుపరి వడ్డీ, అయిన సంభవనీయ ఖర్చులు, వ్యయాలు, చార్జీలు వగైరా సహా.
HDFC యొక్క అధీకృత అధికారికి తెల్సినంత మరియు అతని వద్ద ఉన్న సమాచారం మేరకు పై స్థిరాస్తులు / హామీగల ఆస్తులకు సంబంధించి ఎట్టి ఎన్‌కంబ్రెన్సులు లేవు.
తేది : 21-10-2023
ప్రదేశము : విజయవాడ
సం/- అధీకృత అధికారి
హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్ లిమిటెడ్

## అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యం

### ఎంఎల్‌ఎ గ్రంధి

ప్రజాశక్తి – భీమవరం రూరల్

అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ప్రభుత్వ విప్, ఎంఎల్‌ఎ గ్రంధి శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని వన్ వార్డు ఓవర్ బ్రిడ్జి కింద అరుణ ఫైనాన్స్ నుంచి బిసి హాస్టల్ వరకూ రూ.20 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తూ, మరో పక్క ప్రజల అవసరాలకు అనుగుణంగా సీసీ రోడ్లు, డ్రైయినేజీ సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. పట్టణంలోని ప్రతి వార్డులోనూ తమ ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలు కనిపిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ ఛైర్మన్ వేండ్ర వెంకటస్వామి, ఎఎంసి ఛైర్మన్ కోటిపల్లి బాబు, మున్సిపల్ కమిషనర్ ఎం.శ్యామల, పట్టణ అధ్యక్షులు తోట భోగయ్య, చెల్లబోయిన సూర్యప్రకాష్, వేండ్ర విజయదుర్గ పాల్గొన్నారు.

PUBLIC NOTICE
ITC Enduring Value
ITC Limited – Foods Division, Eluru
Invites parties for buying process waste & Scrap material from the Foods Plant. Interested Parties can send their quotations on or before 26-10-2023.
MAJOR ITEMS
1.Waste Fried Potato Chips, 2.CFC Waste, 3. Paper Core, 4. Waste Laminate shredded, 5. Waste Potato Wet Starch, 6. Waste Potato Plastic Bags, 7. Waste Seasoning Bags
Note: Detailed List of scrap items will be shared during the site visit.
- The quote to be send specified unit of Measurement of all items strictly in Kilograms
- Crushing, Shredding, Packing, Loading/Unloading &transportation shall be managed and borne by the buyer.
- The Buyer shall place and install necessary machinery/equipment in this regard at the unit.
- All applicable taxes shall be charged extra on the quoted rates and are to be borne by the buyer. All relevant statutory compliances shall be fulfilled and ensured by the buyer.
- If any clarification needed related to e-auction, EMD, Process and statutory requirements. Please contact: ITC Limited, Foods Division, C/o Riqo Foods Private Limited, Survey no.70/1A & 70/1B, Nayampalli Village, Pedavegi Mandal, Eluru District, Andhra Pradesh-534450. Contact Person Name: Mr. C Prema Kumar Reddy, Sr. Finance Executive, mail ID – c.reddy@itc.in
- Scrap can be inspected with prior intimation between 10 AM to 5 PM at factory location. The quotation shall be considered for a contract for a term up to one year.
Mr.C.PREMA KUMAR REDDY
Sr.Finance Executive

PASSPOST LOST
I, **V.Balasubrahmanyam D,** have lost My Passport No. **H9251087** given by VSKP Passport office having validity from 28th July 10 to 27th July20. I Lost it on the way from Tadepalligudem Highway by-pass to Tadepalligudem bustand area on 16th the month. If its found, I request you to call me at **98480 66603.**

జనరల్ ప్రకటన
మహారాజశ్రీ 3వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు, భీమవరం
పశ్చిమ గోదావరి జిల్లా
G.W.O.P.No. 24/2023
పిటీషనరు: పోశింశెట్టి రామకృష్ణ
Vs
రెస్పాండెంట్లు: నిల్
పై GWOP పిటీషనరు అయిన పోశింశెట్టి రామకృష్ణ తనను మాస్టర్ పోశినశెట్టి @ పోశింశెట్టి వంశీకృష్ణ మరియు కుమారి పోశినశెట్టి @ పోశింశెట్టి నాగ మౌనిక యొక్క సంరక్షణా బాధ్యతలు చూసుకొనుటకు గాను లీగల్ గార్డియన్‌గా అపాయింట్ చేయమని దాఖలు చేసియున్నారు. సదరు పై నెంబరు GWOP ది. **09-11-2023వ సంవత్సరం తేదీకి శ్రీ కోర్టు వారు వాయిదా వేసి ఉన్నారు.** సదరు పై నెంబరు GWOP లో ఎవ్వరికైనా అభ్యంతరములు ఉన్నట్లైతే వ్రాత పూర్వకంగా గాని, లాయరు గారి ద్వారా గాని సదరు తేదీన తెలుపుకోవచ్చు. లేని ఎడల చట్ట ప్రకారం సదరు పై నెంబరు GWOP నిర్ణయించబడును.
నెల్లి సతీష్ కుమార్
అడ్వకేట్, ఆకివీడు.
ఆకివీడు,
18-10-23.
సెల్: 98482 21349

In the Court of the Hon'ble Principal Senior Civil Judge, Eluru
E.A. No. 1/23 in E.P. No. 16/23 in O.S. No. 90/2022
Between:
Sri Govindu Naga Raju ...Petitioner/ D.Hr
AND
Sri Padala Satyam ...Respondent/ J.Dr
Respondent/ J.Dr:
Padala Satyam, S/o. Sanyasi (late), Hindu, age 61 years, D.No. 20E-13-22, Pappala vari Street, Kothapeta, Eluru, Eluru Dist.,
పై E.P. వారెంటు గ్రంధములో J.Dr కు నోటీసు నిమిత్తం పై పిటిషన్‌ను **ది. 31-10-2023 నకు వాయిదా వేసినారు.** సదరు పిటీషన్ విషయముపై J.Dr కు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల వాయిదా రోజు **ఉదయం 10.30 ని॥లకు** స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై తెలుపుకొనవలెను. లేనియెడల పరోక్షముగా విచారించి తీర్మానించెదరని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
(శ్రీ కోర్టు వారి అనుమతితో)
CH.VENKATA RAMANA RAO
V.V.SAI RAMA RAO
Eluru Advocates, Eluru
Dt.18-10-23 Cell: 8247742566